నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

బుధవారం 4 అక్టోబర్ 2023 | WEDNESDAY, OCTOBER 4, 2023 | SIDDIPET | పేజీలు PAGES : 12




గజ్వేల్‌లో మోడల్ బస్టాండ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి హరీశ్‌రావు

# దేశంలో గజ్వేల్ పేరు మార్మోగుతున్నది

- సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహించడంతోనే గజ్వేల్‌కు మహర్దశ
- వందేండ్ల అభివృద్ధి ఇక్కడ కొద్ది కాలంలోనే జరిగింది..
- కేసీఆర్‌ను ఏకగ్రీవంగా ఆశీర్వదించాలి..
- కామారెడ్డి కంటే ఎక్కువ మెజార్టీ గజ్వేల్‌లోనే రావాలి
- ప్రతి ఒక్కరూ సద్దితిన్నరేవు తలవాలే
- ఛత్తీస్‌గఢ్ నుంచి మగకూలీలు ఇక్కడి వలస వస్తారని ఊహించామా
- నాడు రైతుల బతుకులు దుర్భరం.. నేడు కర్షకులకు గౌరవం
- గుంట ఎండకుండా పంటలు పండుతున్నాయి
- ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- గజ్వేల్ సెగ్మెంట్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

మధ్య పేజీల్లో..

గజ్వేల్‌లో మాట్లాడుతున్న మంత్రి



**ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహించడంతో** అతి తక్కువ కాలంలో గజ్వేల్ అభివృద్ధి దేశానికే ఆదర్శంగా మారి గొప్పపేరును సంపాదించిందని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. గజ్వేల్‌లో మంగళ వారం పత్తి మార్కెట్, రింగ్ రోడ్డు, మోడల్ బస్టాండ్, అంబేద్కర్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. కుకునూరు, వర్గల్, ములుగు, కొండపాక, జగదేవ్‌పూర్ మండలాల్లో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సమైక్య రాష్ట్రంలో ఈ ప్రాంతంలో దుర్భిక్ష పరిస్థితులు ఉండేవని, రైతు ఆత్మహత్యలు చోటుచేసుకోలేదని అన్నారు. నేడు ముఖ్యమంత్రి కేసీఆర్‌తో అన్నదాతల్లో ఆత్మవిశ్వాసం పెరిగిందన్నారు. కాళేశ్వరం నీళ్లు రావడంతో సంవత్సరంలో కర్షకులు రెండు పంటలు పండిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ హయాంలో అన్నీ కష్టాలు ఉండేవన్నారు. ఈసారి సీఎం కేసీఆర్ కామారెడ్డి, గజ్వేల్‌లో పోటీచేస్తున్న నేపథ్యంలో గజ్వేల్‌లో కామారెడ్డి కంటే ఎక్కువ మెజార్టీ కట్టబెట్టాలని కోరారు. ఎక్కువ మెజార్టీ ఇస్తే సీఎం కేసీఆర్‌ను గజ్వేల్ సీటునే ఉంచుకోవాలని విజ్ఞప్తి చేద్దామని మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. *-గజ్వేల్, అక్టోబర్ 3*

## గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు శుభవార్త

- 10వేల మందికి గృహలక్ష్మి ఇండ్లు
- మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్
- రెండు రోజుల్లో లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ

2



గజ్వేల్‌లో మాతా-శిశుదవాఖానను ప్రారంభిస్తున్న మంత్రి హరీశ్‌రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

- సిద్దిపేటలో అంబరాన్నంటిన సంబురం
- పూలు చల్లుతూ స్వీట్లు పంపిణీ
- దశాబ్దాల కలను సాకారం చేసిన సీఎం కేసీఆర్
- సిద్దిపేటలో జెండాఊపి రైలును ప్రారంభించిన మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- 4.20 గంటలకు సిద్దిపేట నుంచి బయలుదేరిన రైలు
- సిద్దిపేట నుంచి దుద్దెడ వరకు రైలులో ప్రయాణించిన మంత్రి, ప్రజాప్రతినిధులు
- వేలాదిగా తరలివచ్చిన ప్రజలు
- సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు కృషితో అందుబాటులోకి వచ్చిన రైలు సౌకర్యం

సిద్దిపేట రైల్వేస్టేషన్ వద్ద ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి హరీశ్‌రావు, పక్కన మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి



మధ్య పేజీల్లో..

# కలల రైలొచ్చింది



రైలులో ప్రయాణిస్తూ ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట జిల్లా ప్రజల దశాబ్దాల కల సాకారమైంది.** చుక్‌చుక్ రైలు బండి రానే వచ్చింది. ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి, మంత్రి హరీశ్‌రావు కష్టంతో రైలు సౌకర్యం అందుబాటులోకి రావడంతో జిల్లా ప్రజల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. వేలాదిగా తరలివచ్చిన ప్రజలు, బీఆర్‌ఎస్ కార్యకర్తల సంబురాలు అంబరాన్నంటాయి. చిన్నాపెద్దా అనే తేడాలేకుండా రైలు వద్ద సెల్ఫీలు దిగి సంతోషం వ్యక్తం చేశారు. మంగళ వారం సిద్దిపేట రైల్వేస్టేషన్‌లో ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు సిద్దిపేట- సికింద్రాబాద్ (కాచిగూడ)కు రైలును మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. పూలు చల్లుతూ, స్వీట్లు పంచుతూ సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుకు అనుకూలంగా జనం పెద్దఎత్తున నినాదాలు చేశారు. ప్రజలు, కార్యకర్తల మధ్యనే మంత్రి తన సంతోషాన్ని పంచుకున్నారు. సరిగ్గా 4.20 గంటలకు సిద్దిపేట రైల్వేస్టేషన్ నుంచి దుద్దెడ వరకు రైలులో ప్రజాప్రతినిధులు ప్రయాణించారు. కాగా, ప్రారంభ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రొటోకాల్ పాటించకపోవడం, బీజేపీ నాయకులు అత్యుత్సాహం చూపడంతో బీఆర్‌ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు. *-సిద్దిపేట ప్రతినిధి/ సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ)*



సిద్దిపేటలో రైలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి తరలివచ్చిన ప్రజలు, బీఆర్‌ఎస్ కార్యకర్తలు